


# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

## క్రైస్తవ మాసపత్రిక

JUNE 2006

సంవత్సర చందా రూ. 50/-

సత్యవాణి ఇప్పుడు 'విస్వా' ఛానెల్ లో కూడ
ప్రతి గురువారం ఉదయం 7:00 గం॥
నుండి 7:30 గం॥ల వరకు చూడండి.

**క్రీస్తు సంఘములు సమర్పించుచున్న**

సత్యవాణి టి.వి. కార్యక్రమములను

| | | |
|---|---|---|
| ప్రతి మంగళవారం | : | ఉదయం 6:30 గం॥లకు 'మా' టి.వి. లోను |
| ప్రతి గురువారం | : | 'విస్వా' ఛానల్ లో ఉదయం 7:00 గం॥లకు |
| ప్రతి శనివారం | : | ఉదయం 6:30 గం॥లకు 'తేజ' ఛానల్ లోను చూడండి |
| ప్రసంగీకులు | : | బ్రదర్. జాషువా గూటం<br>బ్రదర్. లక్కీ గూటం |

సత్యసువార్తను వినండి !!

మీ బంధు మిత్రులకు వినిపించండి !!

# సత్యవాక్కు

## THE WORD OF TRUTH


P.O.Box-80, Kakinada, A.P. 533 001

Ph : 0884 - 2363722

Editor :

**Joshua Gootam**


*Pleading for Restoration of First Century Christianity*

సంపుటి 26 | జూన్ 2006 | సంచిక 11


## మాదిరిని బట్టి నిర్మించుట

### (According to the Pattern)

హెబ్రీయులకు వ్రాసిన పత్రిక 8:1–7లలో యెహోవా దేవుడు సీనాయి కొండపై మోషేకు ప్రత్యక్ష గుడారము యొక్క మాదిరిని కనుబరచినట్లును, ఆ మాదిరిని బట్టియే మోషే గుడారమును నిర్మించినట్లును చూడగలము. ఈయబడిన నమూనాను బట్టి పనిచేయుట అత్యవసరమని పరిశుద్ధాత్ముడు మనకు పదే పదే చెప్పుచున్నాడు. ప్రభువు యొక్క నిజమైన గుడారమగు సంఘము నిమిత్తము ఈ సూత్రము మరింత యెక్కువగా వర్తించును. క్రీస్తు సంఘమే దేవుని మందిరము. అందువలన సంఘ సంబంధ విషయములన్నిటిని క్రొత్త నిబంధనలో చూపబడిన మాదిరి ననుసరించి మనము జరిగించవలెను.

ఏదయినను ఒక దానిని నమూనాను బట్టి తయారం చేయునపుడు,

నమూనాలో యున్న ప్రతి సంగతిని ఉన్నది ఉన్నట్లుగానే అనుసరించవలెను. అందువలన నేటి సంఘము కూడా యేసు దాని నెట్లుండవలెనని కోరెనో అట్లే యుండవలెను. దేవుని సంతోష పెట్టుటకు మానవుడేమి చేయవలెనో, ఎట్లు చేయవలెనో దేవుడు వారికి ఎల్లప్పుడు తెలియజేసెను. ఆయన ఆదేశమును బట్టి లేని వాటిని ఆయన తిరస్కరించెను.

ఆదాము హవ్వల మొదటి కుమారులగు కయీను, హేబెలులు ఉదాహణను మనము ఎరుగుదుము, కయీను; హేబెలు లిద్దరు బలి అర్పింపవలసినదిగా దేవుడు కోరెను. కయీను పొలము పంటలో కొంత యెహోవాకు అర్పణగా తెచ్చెను. హెబెలు కూడ తన మందలో తొలుచూలు పుట్టిన వాటిలో క్రొవ్విన వాటిని కొన్ని తెచ్చెను. యెహోవా హేబెలు తెచ్చిన దాని నంగీకరించి, కయీను తెచ్చిన దానిని తిరస్కరించెను. హేబెలు దేవుని మాట ప్రకారము చేసెను. కయీను తన స్వయిష్ట ప్రకారము చేసెను. (ఆది.కా. 4:1-5).

లేవీకాండము 10వ అధ్యాయములో మరియొక ఉదాహరణను మనము చూడగలము. "అహరోను కుమారులైన నాదాబు, అబీహులు తమ తమ ధూపార్తులను తీసికొని వాటిలో నిప్పులుంచి వాటిమీద ధూపద్రవ్యము వేసి, యెహోవా తమ కాజ్ఞాపింపని వేరొక అగ్నిని ఆయన సన్నిధికి తేగా, యెహోవా సన్నిధినుండి అగ్ని బయలుదేరి వారిని కాల్చివేసెను".

ఈ రెండు ఉదాహరణలను బట్టి తన ఆజ్ఞలను మానవులు తీవ్రంగా పాటించవలెనని దేవుడు కోరుచున్నట్లు గ్రహించుకొనగలము. ఆయన ఆజ్ఞలకు మానవులు అవిధేయత చూపిన యెడల ఆయన సహించడు.

ఏదయిన యిల్లును నిర్మించునపుడు కాంట్రాక్టరు అతనికీయబడిన నమూనాను బట్టి నిర్మించబద్ధుడై యున్నాడు. నమూనాను బట్టి అతడు నిర్మించని యెడల అతని పని నిరాకరింపబడును. అదే విధముగ ఈ జగత్తును, అందలి సమస్తమును నిర్మించిన దేవుడు తన సంఘమును దర్శించబోవు చున్నాడు. డినామినేషన్లు ఆయన యిచ్చిన నమూనా యగు క్రొత్త

...బంధనలో లేవు గనుక అవి నిరాకరింపబడును. సంఘము ఎల్లప్పుడును ...ని ఆరంభములోను, ధరించు కొని ...మములోను, పాలన పద్ధతిలోను, ...ధించు రక్షణ మార్గము లోను, ...శ్వాసములోను, అనుచరణ లోను దైవ ...మూనాయగు క్రొత్త నిబంధన ...నుసరించి యుండవలెను.

ఈ విషయాల్లో మానవులకు దైవ ...మూనా అవసరము. మానవులు ...రపాట్లు చేయని వారయితే దేవుడు ...మూనాను ఇయ్యనవుసరములేదు. ...యితే "తమ మార్గము నేర్పరచుకొనుట ...రుల వశములో లేదనియు, ...నుష్యులు తమ ప్రవర్తన యందు ...న్మార్గమున ప్రవర్తించుట వారి ...శములో లేదనియు" యిర్మీయా ...0:23 చెప్పుచున్నది. "ఒకని యెదుట ...రియైనదిగా కనబడు మార్గము కలదు. ...యితే తుదకు అది మరణమునకు ...వ తీయును" అని సామెతలు 14:12 ...ప్పుచున్నది. దేవుని గ్రంథమును ...నవుడు సరిగ పాటింపని యెడల ...తడు తప్పక నాశన మగును. ...శాయేలీయులు అరణ్య మార్గమున ప్రయాణము చేయుచున్నప్పుడు దేవుడు రాత్రివేళ మేఘస్తంభముగాను, పగటివేళ అగ్ని స్తంభముగాను ఉండి వారిని నడిపించెను. అవి ఎప్పుడు ఎక్కడికి కదిలెనో వారు అప్పుడు అక్కడికి కదిలి వెళ్ళవలెను. అవి ఎక్కడ నిలుచునో వారు అక్కడ నిలువవలెను. దేవుడు తన వాక్యము ద్వారా మనలను ఎట్లు నడిపింప గోరుచున్నాడో దీని వలన మనము గ్రహించగలము.

"ఎవడైనను (వాక్యమును) బోధించిన యెడల దైవోక్తులను బోధించునట్టు బోధింపవలెను" అని ఆయన చెప్పెను. (1 పేతురు 4:11). "లేఖనములయందు వ్రాసియున్న సంగతులను అతిక్రమింపకూడదని" కూడ ఆయన మనలను హెచ్చరించెను (1కొరింథి 4:6). మనము వ్రాయబడిన వాక్యము పరిపూర్ణమైనది. నిర్దోషమైనది. మనము అనుసరింపవలసిన పరిపూర్ణ నమూనా అదియే.

దేవుడు తనకు యిచ్చిన మాదిరిని యేసు ప్రభువు అనుసరించెను. ఆయన దేవునిచే కలిగినవాడు; దేవుని కుమారుడు,అయినను "నా అంతట

నేనేమియు చేయలేను", "తండ్రి యేది చేయుట కుమారుడు చూచునో అదేకాని తనంతట తాను ఏదియు చేయనేరదు" అని యేసు యోహాను 5వ అధ్యాయములో పలికెను. కల్వరి సిలువపై ఆయన చివరగా వ్రేలాడుచు దేవుడు తనకిచ్చిన నమూనానుబట్టి తన పని అంతయు సమాప్తమాయెనని ఆయన పలికెను.

యేసు తన అపొస్తులులకు $3^1/_2$ సం॥లు తర్ఫీదునిచ్చెను. అయినను సరే వారు వాక్యమును బోధించునప్పుడు సత్యమునే బోధించులాగున వారికి పరిశుద్ధాత్మ ననుగ్రహించెను. (యోహాను 16:13). "పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తి నొందుదురు గనుక మీరు యెరుషలేములోను, యూదయ, సమరయ దేశములయందంతటను భూదిగంతముల వరకును, నాకు సాక్షులై యుందురని" యేసు వారితో చెప్పెను (అపొ.కా. 1:8). అయితే అపొస్తలుల కాశక్తి ఎందువలన అవుసరము? ఏలయనగా మనందరము అనుసరింపవలసిన మాదిరిని వారు బోధింపవలసి యున్నది గనుక. వారు బోధించునది పరిపూర్ణమై యుండవలెనని క్రీస్తు కోరెను. గనుక వారి కట్టి శక్తి నిచ్చెను. వారు ఆయన వారికిచ్చిన మాదిరిని నమ్మకముగా బోధించిరి. క్రొత్త నిబంధనగా మనకు వ్రాసి యిచ్చిరి. ఇప్పుడు మనము వారు యిచ్చిన మాదిరిని నమ్మకముగా అనుసరింపవలెనని దేవుడు కోరు చున్నాడు.

ఈ దినమందు మనము అను సరించుటకు క్రొత్త నిబంధన నమూనా మనయొద్ద నున్నది. ఒకే నమూనాను బట్టి మనము ఎన్ని వస్తువులను తయారు చేసినను అవన్నియు ఒకే రీతిగ కన పడును. ఉదాహరణకు: దేవుడు నోవహును 10ఓడలు, మోషేను 10 గుడారములు, సొలొమోనును 10 దేవాలయములు నిర్మించుమని చెప్పుచు ఆయా కట్టడములను గూర్చిన ఒక్కొక నమూనానే వారికి యిచ్చిన యెడల వారు నిర్మించినవన్నియు ఒకేరీతిగ యుండును గదా? ఎందువలన? దేవుడు వారికిచ్చిన నమూనాను వారు నమ్మకముగా అనుసరించినందువలన.

మొదటి శతాబ్దములో ఈ సంగ

కూడ అట్లే జరిగెను. ఆత్మీయ విషయాల్లో మానవులు నమ్మకముగా దేవుడనుగ్రహించిన సమూనా యగు క్రొత్త నిబంధన ననుసరించినప్పుడు, అన్నిచోట్ల యున్న సంఘములన్నియు ఒకేరీతిగ యుండెను; వారు ఒకే నామమును ధరించిరి, ఒకేరీతిగ ఆరాధించిరి, ఒకే బోధను బోధించిరి, ఒకే పాలన పద్ధతిని కలిగియుండిరి అన్ని విషయములలోను ఏకీభావమును కలిగి యుండిరి. అయితే ఈనాడు క్రైస్తవలోకము అట్లున్నదా? లేనేలేదు. వారు కొన్ని వందల డినామినేషన్లవలె, అంటే మతశాఖలవలె విభజింపబడి యున్నారు. ఎందువలన? వారు అనుసరించుచున్న నమూనాలు వేర్వేరయినందువలన!

క్రైస్తవులమని చెప్పుకొనువారు, క్రైస్తవ సంఘములని చెప్పుకొనువారు, ఈనాడు కూడా ప్రభువు యిచ్చిన క్రొత్త నిబంధననే నమూనాగా యనుసరించిన యెడల, దానినిబట్టియే తమ లోటుపాట్లను సరిదిద్దుకొనిన యెడల, మొదటి శతాబ్దములో యున్న సంఘమునే వారును తప్పక పునరుద్ధరించగలరని నేను హామీ యిచ్చుచున్నాను. క్రీస్తును అనుసరించు వారందరు "ఏకభావముతో మాట లాడవలెననియు, వారిలో కక్షలు లేక యేక మనసుతోను, ఏక తాత్పర్యము తోను" ఉండవలెననియు దేవుడు కోరు చున్నాడు(1 కొరింథి 1:10). గనుక క్రైస్తవులలో శాఖలను దేవుడు ఖండించు చున్నాడు. వారిలో భేదాభిప్రాయములు రాకుండు నిమిత్తము ఎఫెసీ 4:4-6లలో "సంఘమొక్కటే,ఆత్మయు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణయందుండుటకు పిలువ బడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మమొక్కటే అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే'' యని ఆయన ముందుగనే క్రైస్తవులను హెచ్చరించెను.

అయితే యేసు ప్రభువు అనుగ్రహించిన నమూనాను వారు లక్ష్యపెట్టనందున, నేటి క్రైస్తవలోకము డినామినేషన్లవలే విభజింపబడి యున్నది. దైవ వేదము ఐక్యపరచును గాని మనుష్యులు వ్రాసిన 'విశ్వాసప్రమాణపు పుస్తకములు' (creed books) విభజించును 2000 సం॥ల కంటె పాతదైన నమూనాను నీవు

ఇప్పుడు కలిగియుండి, దానిని నీవు ఇప్పుడు అనుసరించిన యెడల ఆ నమూనాలో యున్న దానినే నీవు నిర్మించగలవు గదా? 2000 సం॥ల కంటె పాతవయిన విత్తనములను ఈనాడు మనము విత్తిన యెడల అవి ఒకే ఫలములను పలించును గదా? అట్లయిన ఆత్మీయ విత్తనమయిన దేవుని వాక్యమును (లూకా 8:11) ఈనాడు మనము విత్తిన యెడల ఏ పంటను కోతుము? మొదటి శతాబ్దములో అపొస్తలులు కెట్టి పంటను దేవుడు దయచెసెనో, దానినే మనకును ఈనాడు దయచేయును.

అందువలన మానవులు క్రీస్తు నందున్న తమ విశ్వాసమునకు, ఆదరణకు క్రొత్తనిబంధనను అనుసరింప వలెననియే నా విజ్ఞాపన. యేసున వెంబడించుము. ఆయనే పరలోకమ నకు కొనిపోయే నీ మార్గదర్శి. మాన కల్పిత బోధలను సంఘములన విడనాడి క్రీస్తులోను, ఆయన సంఘమ లోను ప్రవేశించుము. అట్లు చేసినన నిత్యజీవితము అనే కిరీటాన్ని ఆయ నీకు దయచేయును-ఏల యన భూమిపై నీవు జీవించునంత కాలమ ఆయన మాదిరి ననుసరిం నందువలన.

వచ్చే మా కొద్ది సంచికలలో సంఘము నిమిత్తమై దేవుని వాక్యము యున్న నమూనాను పరిశోధింతుమ అంతవరకు శలవ్!!

-జూషువాగూట

క్రీస్తు సంఘములు సమర్పించుచున్న 'సత్యవాణి' టి.వి.
కార్యక్రమములను ప్రతి మంగళవారం ఉదయం 6:30 గం॥లకు
మాటి.వి.లోను మరియు ప్రతి శనివారం ఉదయం 6:30 గం॥లకు
తేజ ఛానల్ లోను చూడండి.

# సంఘస్థాపనము

(The Establishement of the Church)

గత సంచికలో యెషయా 2:2–3, యోవేలు 2:28–29, దానియేలు 2:44లను చదివి చూడగా దేవుని రాజ్యము (సంఘము) అంత్యదినములలో యెరూషలేమునందు, ఆత్మ వచ్చిన మీదట స్థాపించబడుననియు, సమస్త జనులు దానిలోనికి ప్రవేశింతురనియు, అది చిరకాలము నిలుచుననియు గ్రహించితిమి. క్రీస్తు మత్తయి 16:18, మార్కు 9:1, లూకా 24:46–49లలో సంఘమును స్థాపింతుననియు, అది శక్తితో అవతరించుననియు, మరియు ఆయన నామమున మారుమనస్సు, పాపక్షమాపణ సమస్త జనులలోను ప్రకటింపబడుననియు వాగ్ధానము చేసెను. అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయములో చూచిన యెడల పైన చెప్పబడిన ప్రవచనములు, చేయబడిన వాగ్ధానములు అన్నియును నెరవేర్చబడినట్లు కనుగొనగలము.

అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయము మనము చదవిన యెడల, అపొస్తల లందరు యెరూషలేము నందున్నట్లు చూడగలము. "పెంతెకోస్తను పండుగ దినము వచ్చినప్పుడు అందరు ఒకచోట కూడియుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలివంటి యొక ధ్వని అకాశము నుండి ఆకస్మాత్తుగా వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. మరియు అగ్ని జ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ, అందరు వరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మవారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడసాగిరి. ఆ కాలమున అకాశము క్రిందనుండు ప్రతిజనములో నుండి వచ్చిన భక్తిగల యూదులు యెరుషలేములో కాపురముండిరి. ఈ శబ్దము కలుగగా జనులు గుంపులుగా కూడివచ్చి ప్రతిమనుష్యుడు తన స్వభాషతో వారు మాటలాడుట విని కలవరపడిరి" (అపొ.కా. 2:1–6).

వారు అందరు విభ్రాంతినొంది

యెటు తోచక యిదేమగునో అని ఒకనితో ఒకడు చెప్పుకొనిరి. కొందరైతే వీరు క్రొత్త మద్యముతో నిండి యున్నారని అపహాస్యము చేసిరి. అయితే పేతురు ఆ పదునొకరితో కూడ లేచి నిలిచి బిగ్గరగా వారితో ఇట్లనెను – "యూదయ మనుష్యులారా, యెరూషలేములో కాపురమున్న సమస్త జనులారా, యిది మీకు తెలియును గాక, చెవి యొగ్గి నా మాటలు వినుడి. మీరు ఊహించినట్టు వీరు మత్తులు కారు ప్రొద్దుబొడిచి జామయిన కాలేదు. యోవేలు ప్రవక్తద్వారా చెప్పబడిన సంగతి యిదే, ఏమనగా – అంత్య దినములయందు నేను మనుష్యులందరి మీద నా ఆత్మ కుమ్మరించెదను. మీ యౌవనులకు దర్శనములు కలుగును, మీ వృద్ధులు కలలు కందురు". "అప్పుడు ప్రభువు నామమునుబట్టి ప్రార్థన చేయువారందరు, రక్షణ పొందుదురు". (అపొ.కా. 2:12-17,21).

అప్పుడు జరుగుచున్న దంతయు పాతనిబంధన ప్రవచనముల నెరవేర్పు అని వారికి చూపించిన తరువాత, పేతురు తన ప్రసంగమును గంభీరముగా ఉద్ఘాటించెను. దేవుడు యేసు చేత అద్భుతములను, మహత్కార్యములను, సూచక క్రియలను వారిమధ్యను చేయించి ఆయనను తనవలన మెప్పుపొందిన వానిగా వారికి కనబరచెనని అతడు విశదీకరించెను. ఆయన ఎట్లు అప్పగింపబడి దుష్టులచేత సిలువ వేయబడి చంపింపబడెనో అతడు చెప్పెను. అయితే దేవుడు మరణవేదనలు తొలగించి ఆయనను లేపెను. వారిలో నమ్మకము కలుగునట్లు క్రీస్తును గూర్చి దావీదు చెప్పిన మాటలను వారికి అతడు వినిపించెను. క్రీస్తు జీవించెను చనిపోయెను, పాతిపెట్టబడెను, పునరుత్థానుడై దేవుని కుడి పార్శ్వమునకు హెచ్చింపబడెను. "ఈ యేసును దేవుడు లేపెను; దీనికి మేమందరము సాక్షులము కాగా ఆయన దేవుని కుడి పార్శ్వమునకు హెచ్చింపబడి, పరిశుద్ధాత్మను గూర్చిన వాగ్దానమును తండ్రి వలన పొంది మీరు చూచుచు, వినుచున్న దీనిని కుమ్మరించి యున్నాడు. దావీదు పరలోకమునకు ఎక్కి పోలేదు; అయితే

అతడిట్లనెను నేను నీశత్రువులను నీపాదముల క్రింది పాదపీఠముగా ఉంచువరకు నీవు నా కుడి పార్శ్వమున కూర్చుండుమని ప్రభువు నాప్రభువుతో చెప్పెను. మీరు సిలువ వేసిన యీ యేసునే దేవుడు ప్రభువుగాను క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశమంతయు రూఢిగా తెలిసికొనవలెనని చెప్పెను వారు ఈ మాటవిని హృదయములో నొచ్చుకొని - సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును, కడమ అపొస్తలులను అడుగగా - పేతురు మీరు మారుమనస్సుపొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఈవాగ్దానము మీకును, మీపిల్లలకును, దూరస్తులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచినివారందరికిని చెందునని వారితో చెప్పెను. ఇంకను అనేక విధములైన మాటలతో సాక్ష్యమిచ్చి మీరు మూర్ఖులగు ఈ తరమువారికి వేరై రక్షణ పొందుడని వారిని హెచ్చరించెను. కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి. ఆ దినమందు ఇంచుమించు మూడు వేలమంది చేర్చబడిరి". "వారు ఆనందముతోను, నిష్కపటమైన హృదయముతోను ఆహారము పుచ్చుకొనుచుండిరి. మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను"(అపొ.కా. 2:32-41,47).

పైన పేర్కొనిన లేఖనములలో ప్రభువు సంఘము స్థాపించబడెను పరిశుద్ధాత్మము యెరూషలేములో కుమ్మరించబడెను. ప్రవచనములు నెరవేర్పు ఇక్కడ జరిగెను. "యోవేలు ప్రవక్త ద్వారా చెప్పబడిన సంగతి యిదే" అని పేతురు ప్రత్యేకముగా చెప్పెను (అపొ.కా. 2:16). గనుక దీనిని గూర్చి సంశయించనవుసరము లేదు. ఈ సంగతులన్నియు అంత్య దినములలో జరుగునని ప్రవక్తలు చెప్పిరి, ప్రవక్తలు చెప్పినట్లే అది జరిగెనని పేతురు కూడా చెప్పెను. గనుక అంత్యదినములలో సంఘము స్థాపించబడెను. మారు మనస్సు, పాపక్షమాపణలు బోధించ

బడగా సమస్త జనులు దానిని వినిరి. మూడువేలమంది సువార్తకు లోబడిరి, రక్షించబడిరి, సంఘముతో చేర్చబడిరి. గనుక క్రీస్తు తన సంఘమును యెరుష లేములో క్రీ॥శ॥ 33వ సం॥లో స్థాపించెను. అప్పటి నుండి అది నిలిచి యున్నది.

-జె.సి.ఛోట్

# రక్షింపబడుటకు ఒకడు సంఘసభ్యుడు కావలెనా?

## (Must One be a Member of the Church to be Saved?)

(గత సంచిక తరువాయి భాగం)

మరల బాధ్యతగల ప్రజలు ఆ దైవసంస్థకు వెలుపల రక్షింపబడగల్గితే, విలువలేని సంస్థ కొరకు క్రీస్తు చనిపోయె నన్న మాట! సంఘమును కొనుటకు క్రీస్తురక్తము వినియోగించబడినందున, సంఘసభ్యులు కానివారు ఆ రక్తపు ఆశీర్వాదములను పొందలేరు.సంఘము నకు వెలుపల ఒకడు రక్షింపబడగల్గిన యెడల, ఇద్దరు రక్షింపబడుదురు. ఇద్దరు రక్షింపబడిన యెడల లోకమంతా రక్షింపబడును. అయితే సంఘములో యున్నవారినే క్రీస్తు రక్షించునని బైబిలు విపులముగా చెప్పుచున్నది (ఎఫెసీ 5:23;1:22-23). గనుక దానిలో లేనివారు నశించిన స్థితిలో యున్నారు.

యేసు రక్షించునని లేఖనములు బోధించుచున్నవి; మానవులను ఆయన శరీరమైన సంఘమునకు వెలుపల గాక దానిలో రక్షించునని అవి ధృవ పరచు చున్నవి. క్రీస్తులో యుండట ఆయన సంఘములో యుండుట అనున దేవునితో గల సంబంధమును వర్ణించు టకుపయోగింపబడిన సరిసమాన పదములు. దేని ద్వారా క్రీస్తు పాపిని రక్షించునో దాని ద్వారానే అతడు క్రైస్తవుడగును, ప్రభువు సంఘ సభ్యుడగును.

ప్రభువు సంఘము యొక్క బైబిలు నిర్వచనమును ప్రజలు అర్థము చేసికొన్నప్పుడు, దానిలో సభ్యునిగా యుండు అవసరతను వార

గమనించగలరు. క్రీస్తు సంఘము, అనగా రక్షింపబడిన వారందరు రక్షింపబడిన వరే తప్ప వేరొకరు కాదు.

విమోచింపబడిన వారందరు క్రీస్తు సంఘమైయున్నారు. క్రీస్తువారికి శిరస్సు అది భూమిపై యున్న పరలోక రాజ్యము. లేక దేవుని రాజ్యము. సంఘము శరీరమై యున్నందున, శరీరము సంఘమై యున్నందున క్రీస్తు శరీరమే క్రీస్తు సంఘము. మరియు స్థానిక సంఘము లన్నియి (Congregations) క్రీస్తు సంఘములై యున్నవి (ఎఫెసీ 1:22-23;Iకొరింథీ 12:27;రోమా 16:16). క్రీస్తు సంఘము, క్రీస్తు సంఘములు అను పదములు ఒకే భావమును వ్యక్తపరచుచున్నవి-అది సంఘమును క్రీస్తు నిర్మించెననునది. అదొక డినామినేషన్ కాదు.

క్రీస్తురాజ్యములో, సంఘములో మాత్రవే రక్షణ లభించును. అయినను క్రొత్తనిబంధన సంఘమును గూర్చి అపార్థము చేసికొనుటవలన ఒకడు సంఘము వెలుపల గాని లోపలగాని రక్షించబడునని అనేకులు భావింతురు. అందువలననే రక్షింపబడుట యనగా ఒకటి, సంఘసభ్యుడగుట అనగా వేరొకటి యని ప్రజలు భావింతురు. సంఘములన్నియు (డినామినేషన్లన్నియు) ఒకటేయనియు, అందొక దానిలో సభ్యుడు కావలెనన్న ఒకడు తనకు తాను చేరవలెననియు సంఘమును గూర్చిన ప్రతీతి. మతశాఖ తత్వమును బట్టి ఆలోచించుటవలన అట్టి భావములుద్భవించును.

క్రీస్తు నిర్మించిన (క్రొత్తనిబంధన) సంఘము ఒక డినామినేషన్‌గా ఎన్నడు చెప్పబడలేదు. దానిలో ఎవడును తనకుగా తాను చేరినట్టు రికార్డు ఎక్కడ లేదు. మానవ సంస్థలలో ఒకడు చేరు రీతిగా సంఘములో చేరలేడు. గాని ఒకడు సువార్తకు విధేయుడగుట ద్వారా ప్రభువుచే సంఘముతో చేర్చబడును (అపో.కా. 2:47).

"అన్ని సంఘములలోను మంచివారు లేరా?" యని తరుచు ప్రజలు అడుగుచుందురు. నైతికముగా చూస్తే అవును, తప్పక యున్నారు. అయితే నైతికబుద్ధి రక్షణతో సమానమని ఇది నిరూపించుచున్నదా? డినామినేషన్ల

అన్నియును మంచివే యనియును, సంఘములన్నియు సరియైనవే యనియు దీనిభావమా? ఇది నిజమైన యెడల ఏ సంఘమునకు చెందని మంచివారు కొందరున్నారు. గనుక ఏ సంఘము సరికాదని యిదే నిరూపించుచున్నది. లాజికల్‌గా ఈవాదమును గమనించుము:

1. ఒకడు క్రైస్తవునిగా యుండుటకు నైతికముగా మంచి అలవాట్లు ఉంటే సరిపోవును.

2. అన్ని సంఘములలో నైతికముగా మంచివారున్నారు.

3. గనుక అన్ని సంఘములలోను క్రైస్తవులున్నారు,కాని

ఎ) క్రైస్తవుడగుటకు కావలసినదంతా ఉత్కృష్ట నైతిక బుద్ధియే.

బి) ఏ సంఘమునకు చెందని మంచి వారున్నారు.

సి) గనుక ఏ సంఘమునకు చెందని క్రైస్తవులున్నారు: లేక క్రైస్తవునిగా యుండుటకు ఏ సంఘమునకు చెందన వసరము లేదు; లేక రక్షణ పొందవలె నంటే ఏ సంఘమునకు చెందనవసరము లేదు.

అయితే క్రొత్తనిబంధన సంఘమునకు వెలుపల యెవడును రక్షింపబడ నేరడని బైబిలు బోధించుచున్నది. సంఘములన్నియు మంచివేయని కూడ బైబిలు బోధించులేదు. అంతే కాదు ఒక డినామినేషన్ యొక్క సభ్యత్వము క్రీస్తు శరీర సభ్యత్వమునకు సమానము కాదు. అయితే పైన చెప్పబడిన వాదములలో యున్న దోషమేమిటి? నైతికముగా మంచితనము ఒక్కటే ఒకని క్రైస్తవునిగా చేయునను అసత్య సిద్ధాంతముపై అవి అధారపడి యున్నవి: ఒకడు దేవుని కుటుంబమునకు వెలుపలయుండి దేవుని బిడ్డ ఎట్లు కాలేడో అట్లే ఒకడు క్రీస్తు శరీరమునకు వెలుపల యుండి రక్షింపబడి క్రైస్తవుడు కాలేడని లేఖనములు బోధించుచున్నవి. ఒకడు ఆత్మీయముగా తిరిగి జన్మించినప్పుడు దేవుని కుటుంబమను సంఘములో అతడు ప్రవేశించును (యోహాను 3:3-5).

**D. ఏ డినామినేషన్‌లోను లేకుండా ఒకడు క్రైస్తవుడు కాగలడు**

అన్ని డినామినేషన్లలోను క్రైస్తవులు లేరా? యని కొందరు అడుగుదురు. ఒకటి మాత్రము సత్యము: క్రైస్తవ్యము

యొక్క మొదటి శతాబ్దములో డినామినేషన్లలో క్రైస్తవులు ఎవరు లేరు, ఏల యనగా అప్పుడు డినామినేషన్లు ఏవియు లేవు. అప్పుడు క్రైస్తవులుండిరి వేలకొలది యుండిరి. కాని వారందరు ఆ ఒకే శరీరములో, ప్రభువు సంఘములో యుండిరి (అపొ.కా.4:32; 1కొరింధీ 12:12-27). వారు డినామినేషన్ సంబంధులు కాక, క్రైస్తవులు మాత్రమే. క్రొత్త నిబంధనలో చెప్పబడిన క్రైస్తవు డెవడు ఆధునిక డినామినేషన్ యొక్క సభ్యుడు కాదు. క్రీస్తును వెంబడించు చున్నామని చెప్పుకొను వారిలో కూడ అది ఇప్పుడు అట్లే యుండవలెను. బైబిలు సూచించు మార్గమునకు అందరు లోబడి నప్పుడు అట్లుండును.

డినామినేషన్ అనగా ఒక ప్రత్యేక పేరు, విశ్వాస ప్రమాణము లేక కేంద్ర కార్యాలయమును బట్టి విడిపోయిన ఒక శాఖ, గుంపు, తరగతి అని అర్ధము. ప్రొటెస్టాంటు డినామినేషన్లు పదహారవ శతాబ్దములో, అనగా క్రీస్తు తన సంఘమును స్థాపించిన 1500 సంవత్సరములు తరువాత ఆరంభ మాయెను. క్రొత్తనిబంధనలో ఏ ఒక్క డినామినేషన్‌ను గూర్చి చెప్పబడ లేదు. ప్రభువు సంఘము ఒక డినామి నేషన్ కాదు; అది అన్ని డినామినేషన్ల కలయిక కూడ కాదు. అది దేనియొక్క శాఖగాని భాగము గాని కాదు. మత శాఖల తత్వము క్రొత్తనిబంధనకు విరుద్ధ మైనది. ఒకడు డినామినేషనులో సభ్యుడై యున్నందుకు దేవుడతనిని రక్షించునని తెలియజేసే లేఖనము ఏదియును లేదు.

రక్షింపబడవలెనంటె ఒకడు ఏదో ఒక డినామినేషన్ యొక్క సభ్యుడై యుండనవుసరము లేదని మతశాఖల వారే చెప్పుచుందురు. అది నిజమే అయితే రక్షింపబడవలెనంటే ఒకడు క్రీస్తు శరీరమయిన సంఘములో సభ్యుడై యుండవలెనని బైబిలే బోధించుచున్నది. ఆత్మ ప్రేరితులైనవారు ఎవరిని డినామి నేషన్‌లో చేరవలెనని చెప్పలేదు కాని ఒకడు రక్షింపబడవలెనంటే క్రీస్తులో యుండవలెనను దానియొక్క ప్రాముఖ్య తను వక్కాణించిరి. క్రీస్తులో యుండుట యనగా ఆయన సంఘములో యుండుటయేయని వారు వివరించిరి. గనుక క్రీస్తు స్థాపించిన సంఘమునకు వెలుపల యెవడును రక్షింపబడలేదు.

నిజముగా, ఒకడు ఏ డినామినేషన్‌లోను సభ్యుడు కాకుండా రక్షింపబడి క్రైస్తవుడు కాగలడు. ఒక డినామినేషన్‌లో చేరే అవసరము లేదు. ప్రజలను రక్షించుటలో డినామినేషన్ చేయగలిగేది ఏదియు లేదు; ఏలయనగా వాటిలో దేనికి చెందకుండానే ఒక వ్యక్తి రక్షింపబడగలడని ప్రజలు ధారాళముగా ఒప్పు కొందురు. కొందరు వ్యక్తులు ఒక డినామినేషన్‌గా తయారైన యెడల, లేక దానికి చెందిన యెడల, అపొస్తలుల కాలములో క్రైస్తవులు ఏమి చేయలేదో దానిని చేతురు. ప్రజలు క్రొత్తనిబంధన ననుసరించిన యెడల, వారు క్రైస్తవులుగా మాత్రమే యుందురు: క్రీస్తు శరీరమైన సంఘమునకు మాత్రవే చెందుదురు. సరిగదా నిజసంఘమును ఇప్పుడు కలిగి యుండవలెననిన యుగముల తరబడి ఎరుగకుండా యున్న క్రీస్తుసంఘము యొక్క ఉనికిని మనము కనుగొననక్కర లేదు. రాజ్యముయొక్క విత్తనమైన వాక్యము సంఘము యొక్క నిజ స్వరూపమును మనకు గ్యారంటీ చేయు చున్నది.

**E. క్రీస్తు ఒకే ఒక్క సంఘమును స్థాపించెను**

ఒకే ఒక్క శరీరమున్నదని బైబి
బోధించుచున్నది: "అవయవము
అనేకములైనను శరీరమెుక్కటే
(1కొరింథీ 12:20). "శరీరమొక్కటే...
(ఎఫెసీ 4:4). గనుక ప్రతివాడు చేయ
వలసినదేమంటే, సువార్తకు లోబ
వలెను; ప్రభువుచే రక్షింపబడి అయ
సంఘములో చేర్చబడవలెను. అప్పు
తడు అయనలో సంపూర్ణుడగును
"ఏలయనగా దేవత్వము యొక్క సర్వప
పూర్ణత శరీరముగా క్రీస్తునంద
నివసించుచున్నది; మరియు అయ
యందు మీరును సంపూర్ణులైయున్నార
ఆయన సమస్త ప్రధానులకును అధికా
లకును శిరస్సైయున్నాడు" (కొలస
2:9,10).

క్రీస్తునందు మానవుడు సంపూ
దగును గనుక, మానవకల్పిత మ
సంస్థలలో సభ్యుడుగా యుండుటవల
కలిగే లాభము ఏదియు లేదు. ఆత్మీయ
ఆశీర్వాదములన్నియు క్రీస్తునందున్న
క్రొత్తనిబంధనయందు విశ్వాసము
దానినాచరించువాడెవడును ప్రభు
సంఘ సభ్యుడు గాను, క్రైస్తవునిగా
మాత్రమే తప్ప మరొక విధము

యుండలేదు. ప్రజలు క్రైస్తవులుగా, క్రీస్తు శరీర సభ్యులుగా మాత్రమే యుండుటకు సంతృప్తిజెంది డినామినేషన్లు నుండి దూరముగా యుండవలెను (1కొరింధీ 1:10-13;యోహాను 17:20,21: ఎఫెసీ4:1-6). ఈ రోజుల్లో నేను క్రైస్తవుడను అని ఒకడు చెప్పినను, నీవు ఏ సంఘ సభ్యుడవు? లేక ఏ డినామి నేషన్‌తో నీకు పొందికయున్నది? అనే ప్రశ్నను కొందరు అడుగుచుందురు. బైబిలు సంఘము యొక్క ఉపదేశము నుండి తొలగిపోయినట్లు ఇది నిరూపించుచున్నది. ఏలయనగా సువార్తకు చూపు విధేయత రక్షించును, ప్రభువు సంఘముతో మాత్రమే చేర్చును.

సంగ్రహముగా, సంఘమనగా ఈ లోకమునుండి సువార్త ద్వారా పిలువ బడిన వారని బైబిలు బోధించుచున్నది. దానిపై క్రీస్తు శిరస్సుగా యేలును, మరియు దానిలో ఆయన ఆత్మ నివశించును. రక్షింపబడిన వారే సంఘము మరియు క్రీస్తు శరీరములో సభ్యులై యుండవలెను.

గనుక రక్షింపబడుటకు ఒకడు సంఘసభ్యుడు కావలెనా? యను ప్రశ్న యొక్క జవాబు సంఘమనగా యేమిటో, అంటే అదొక డినామినేషన్ అనా?లేక క్రీస్తు శరీరమైన సంఘమా ? అను దానిపై ఆధారపడి యుండును. పరిశుద్ధ లేఖనముల ప్రకారము క్రీస్తు నిర్మించిన సంఘమునకు వెలువల రక్షింప బడగలిగిన యెడల క్రీస్తు లేకుండగనే రక్షింపబడవచ్చునని నిర్ధారణ అయినది. ఇది సాధ్యము కాదని బైబిలు బోధించు చున్నందున, ఒకడు ప్రభువు సంఘ సభ్యుడు కాకుండా రక్షింపబడనేరడు (అపొ.కా. 4:12;2తిమో2:10).

### 3. అనేకులు నశింతురా ?

క్రొత్తనిబంధనలో తేటగా యున్న ఈ బోధను గూర్చి చెప్పుసరికి, "చాలా ఎక్కువమంది నశింతురన్న మాట" యని అనేకులు పలుకుదురు. తప్పకుండ అది సత్యమే (మత్తయి 7:13-14). ఇదే అభ్యంతరమును నోవహు చేసిన బోధను గూర్చి కూడ వారు చెప్పవచ్చును గాని జలప్రళయము నుండి రక్షింపబడ వలెనన్న ఒకడు ఓడలో నుండవలసి వచ్చెను. మరియు రక్షింపబడుటకు ఓడలో ప్రవేశించుట అవుసరమని అనేకులు తలంచలేదు. కేవలము

ఎనిమిది మంది మాత్రమే నాశనము నుండి తప్పించుకొనిరి. దేవుడు ఒకని రక్షించవలెనంటే ఓడకు వెలుపల రక్షించలేడా? యని నోవహును కొందరు అడిగి యుండవచ్చును. ఆయన రక్షించ గలడని మనమంగీకరించినను ఆయన ఏమి చేయగలడు అనేది గాక ఆయన ఏమి వాగ్దానము చేసెననునది ప్రశ్న. పాపమునుండి రక్షణను గూర్చి అదేవిధ మైన పరిస్థితి ఇప్పుడున్నుది. సీయోనులో సంఘములో ప్రభువు రక్షణ నుంచెను; అది ఆయన శరీరము (యెషయా 46:13; హెబ్రీ 12:22, 23). క్రీస్తునకు వెలుపలయున్నవారు పాపములో నశింతురు (ఎఫెసీ 2:12). పాపులలో ప్రధానుడగు తార్సువాడైన సౌలును సత్పురుషుడగు కొర్నేలియు కూడ రక్షణ ననుభవించుటకు క్రీస్తులోనికి లేక సంఘము లోనికి ప్రవేశింపవలసి వచ్చెను (అపో.కా. 9:1-22; 1తిమో 1:15; అపో.కా. 10;11:1-18). ఈ రెండు విపరీత పరిస్థితుల మధ్యయున్న వాడెవడైనను క్రీస్తులోను లేక ఆయన సంఘమగు శరీరములోను రక్షింప బడును.

**4.ఒకడు క్రీస్తులోనికి ఎట్లు ప్రవేశించును?**

క్రీస్తులో యుండుటను గూర్చిన ప్రాముఖ్యతను గ్రహించిన తరువాత, ఆయనలోనికి ప్రవేశించుట యెట్లో బైబిలు వివరించుచున్నదా? అవును. ఒక ప్రత్యేక సంఘటన ద్వారా క్రీస్తు లోనికి ఒక ప్రత్యేక ప్రవేశము కలదు. క్రీస్తులోనికి ప్రవేశించుట ద్వారా ఒకడు దేవుని రక్షణనుపయోగించుకొనవలెను. మానవులను క్రీస్తులోనికి తీసికొనివచ్చు దైవమార్గము బాప్తిస్మమని బైబిలు వక్కాణించుచున్నది: "క్రీస్తుయేసులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితి మని మీరెరుగరా?" (రోమా 6:3). "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరు క్రీస్తును ధరించుకొని యున్నారు." (గలతీ 3:27). ప్రజలు 'క్రీస్తులోనికి' బాప్తిస్మము పొంది యున్నారని బైబిలు రెండుసార్లు ప్రకటించుచున్నది. గనుక ఒకడు క్రీస్తు లోనికి ఇట్లు ప్రవేశించును. అంతే కాకుండా ఆయన శరీరములో అనగా సంఘములో ప్రవేశించే మార్గము బాప్తిస్మమని బైబిలు చెప్పుచున్నది:

"మనమందరము ఒక్క శరీరములోనికి ఒక్క ఆత్మయందే బాప్తిస్మము పొందితిమి" (1కొరింథీ 12:13).

లేఖనములలో ఈయబడిన రీతిగా ఆ ఒక్క ఆత్మయొక్క ఉపదేశమును వెంబడించుట ద్వారా ప్రజలందరు ఒక్క శరీరములోనికి అనగా సంఘములోనికి బాప్తిస్మము పొందుదురు. బాప్తిస్మము పొందిన విశ్వాసులందరు క్రీస్తు సంఘమై యున్నారు. మరియు ఒకడు బాప్తిస్మము పొందేవరకు అతడు క్రీస్తులోను లేక ఆయన సంఘములోను ఉండనేరడు. గనుక క్రీస్తులోను, ఆయన శరీరమయిన సంఘములోను ఒకని ప్రవేశింపజేయు క్రియయగు బాప్తిస్మము అతని రక్షించే విధేయత చూపించు క్రియయైయున్నది, రక్షణ క్రీస్తులో యున్నది మరియు ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందును గనుక అతడు బాప్తిస్మము పొందేవరకు రక్షింపబడలేదు. ఇంకొక మాటలో రక్షణ పొందవలెనంటే ఒకడు బాప్తిస్మము పొందవలెను (మార్కు 16:16; అపొ.కా. 2:38;22:16;1పేతురు 3:21). క్రీస్తులోనికి బాప్తిస్మము పొంది మారుమనస్సు పొందిన విశ్వాసులు మాత్రమే క్రీస్తు సంఘసభ్యులు. దిగువ దానిని ఇప్పుడు గమనించుము:

1. విమోచనము క్రీస్తులో యున్నది (ఎఫెసీ 1:7).

2. ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందును (గలతీ 3:27).

3. గనుక విమోచింపబడుటకు ఒకడు బాప్తిస్మము పొందవలెను.

అయితే ఒకడు క్రీస్తులోనికి ప్రవేశించకముందు అతడు మొదటి క్రీస్తు నొద్దకు రావలెను. గనుక విశ్వాసము, మారుమనస్సు, ఒప్పుకోలు అతని క్రీస్తు నొద్దకు తెచ్చునని బైబిలు బోధించుచున్నది(హెబ్రీ 11:6,రోమా 10:10; అపొ.కా. 11:18;1తిమో 6:12-13). యొద్దకు,లోనికి అనుమాటలలో బేధమున్నది. ఉదా:- ఒకడొక ఇంటియొద్దకు వచ్చి, తరువాత ఇంటిలో యుండకముందు అతడు మొదట దానిలో ప్రవేశించవలెను. అందుకే ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొందవలెనని బైబిలు చెప్పుచున్నది.

ఒకడు క్రీస్తులో గాని లేక ఆయనకు వెలుపల గాని యున్నాడు (రోమా16:7) బాప్తిస్మము పొందనివాడు క్రీస్తుకు

వెలపల ఉన్నవాడు గనుక క్రీస్తునందున్న ఏ ఒక్క ఆశీర్వాదమును పొందనేరడు. గాని క్రీస్తులోనికి ముంచబడిన వాడు ఆయనలో యున్నవాడు గనుక ఆయన యందున్న ఆత్మీయాశీర్వాదములన్నిటిని పొందగలడు. అతడు బాప్తిస్మము ద్వారా క్రీస్తులో ప్రవేశించినపుడే అతడు రక్షణ పొందును. ఆయన శరీరమైన సంఘము లో చేర్చబడును.

**౫. యెట్టి మృతులు ధన్యులు?**

ఒకడు క్షమించబడి, సంఘ సభ్యుడైన తరువాత అతడు క్రీస్తునందు లేక ఆయన సంఘమందు నమ్మకమైన విధేయతగల జీవితము జీవించవలెను. అప్పుడతడు పరలోకములో నిత్యము రక్షింపబడును (1పేతురు 1:9; ప్రక 2:10). మృతులైన నీతిమంతులను గూర్చి బైబిలు ఇట్లు చెప్పుచున్నది:ఇప్పటి నుండి ప్రభువునందు మృతినొందు మృతులు ధన్యులని వ్రాయుమని పరలోకము నుండి యొక స్వరము చెప్పగా వింటిని. నిజమే; వారు తమ ప్రయాసములను మాని విశ్రాంతి పొందుదురు; వారి క్రియలు వారివెంట పోవునని ఆత్మ చెప్పుచున్నాడు" (ప్రకటన 14:13).

ఒకడు ప్రభువులోనికి మృతిజెందడు గాని, ప్రభువునందు మృతిజెంద వచ్చును. ఒకడు క్రీస్తులోనికి బాప్తిస్మము పొంది ఆయనలో యుంటేనే గాని అతడు ప్రభువునందు మృతిజెందలేడు. ప్రభువునందు మృతిలైనవారే ధన్యులని చెప్పబడెను గాని ఆయనకు వెలుపల మృతినొందిన వారిని గూర్చికాదు. క్రీస్తునకు వెలుపల జీవించి, మృతినొందిన వానికెవనికిని ఏ నిరీక్షణ లేదు.

(సమాప్తం)

-పెద్రికోతమ్

గమనిక: సత్యవాక్కు కావలసిన వారు సంవత్సరమునకు

50/-రూ॥లు చందా విధిగా పంపించవలయును.

SATYA VANI, P.O.BOX-80,KAKINADA - 533 001.

# యేసు - నేనే మార్గమును

**నేనే మార్గమును :-** ఒక మనుష్యుడు గమ్యస్థానము నకు (పరలోకంకి) చేరాలి అంటే ఖచ్చితముగా సరి అయిన మార్గములో ప్రయాణించ వలసి యున్నది. అయితే ప్రతీవారు జీవమార్గము లోనికి ప్రవేశం కొరకు వారు తెలుసుకున్న మార్గములో ప్రయాణం చేస్తూ ఈ మార్గమే జీవ మార్గమని తలంచుకుందురు. గాని వారిని అది జీవమార్గములోనికి నడిపించలేక పోవుచున్నది.

"ఒకని మార్గము వాని దృష్టికి యధార్థముగా కనబడును అయినను తుదకు అది మరణమునకు చేరును". (సామెతలు 16:25)

**హిందూ మతములో మోక్షానికి పోవుటకు** భక్తి మార్గము - కర్మ మార్గము - జ్ఞానమార్గము అను మార్గములను గూర్చి ఉపదేశించిరి గాని ఇందు మార్గద్శకుడు లేడు. ఇందులో మార్గ దర్శకుడు లేడు. ఇందులో మార్గదర్శకుడు లేకపోయినను తమ మార్గములను వారే ఏర్పాటుచేసు కొనుచున్నారు. "యెహోవా తమ మార్గమును ఏర్పరచుకొనుట నరుల వశములో లేదనియు, మనుష్యులు తమ ప్రవర్తన యందు సన్మార్గమున ప్రవర్తించుట వారి వశములో లేదనియు నేనెరుగుదును (యిర్మియా 10:23).

అయితే యేసుక్రీస్తు ఈ లోకమునకు వచ్చి జీవమార్గమును గూర్చి బోధించెను

యేసను: నేనే మార్గమును, సత్యమును, జీవము నా ద్వారానే తప్ప ఎవడును తండ్రియొద్దకు రాడు అని (యోహాను 14:6)లో స్పష్టముగా అయన మార్గమును గూర్చి బోధించెను.

"నా తండ్రి ఇంట అనేక నివాసములు కలవు, లేని యెడల మీతో చెప్పుదును, మీకు స్థలము సిద్ధపరచి వెళ్ళుచున్నాను. నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నా యొద్ద నుండుటకు మిమ్మును తీసుకొని పోవుదును"(యోహాను 14:2-3).

**ఎవరు ఈ మార్గములో ఉన్నవారు?:-**

" ఎవడైనను క్రీస్తు ఆత్మలేనివాడైతే

వాడాయనవాడు కాడు" (రోమా. 8:9) "పేతురు:- మీరు మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడును యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. అని వారితో చెప్పెను"(అ.కా 2:38).

"ఇరుకు ద్వారమున ప్రవేశించుడి నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునై యున్నది, దాని ద్వారా ప్రవేశించువారు అనేకులు జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమై యున్నది. దాని కనుగొనువారు కొందరే"(మత్తయి 7:13-14).

## ఇరుకు మార్గమును గూర్చి సాదృశ్య వాక్యములు

| | | |
|---|---|---|
| 1. క్రీస్తు మార్గము | - | అ.కా. 19:23 |
| 2. రక్షణ మార్గము | - | అ.కా. 16:17 |
| 3. నీతి మార్గము | - | IIపేతురు 2:21 |
| 4. పరిశుద్ధగమార్గము | - | యెషయా 35:8 |
| 5. రాజమార్గము | - | సామెతలు 16:17 |
| 6. మేలు కలుగు మార్గము | - | యిర్మియా 6:16 |
| 7.జీవ మార్గము | - | సామెతలు 15:24 |

కాబట్టి నేనే మార్గమును నా ద్వారా తప్ప ఎవడును తండ్రి యొద్దకు రాడుఅని క్రీస్తుప్రభువు చెప్పినదానిని బట్టి, నేడు మనము ఇది పరలోకానికి వెళ్ళే ఏకైక మార్గమని నిజముగా గుర్తెరిగి మన తుది శ్వాస వరకు నమ్మకముగా అదే మార్గములో క్రీస్తుప్రభువుతో కలిసి సాగిపోవుదము. క్రైస్తవ్యము అంటే మతము కాదని మన జీవితాలను వెలిగించే నిజమైన మార్గమని ఈ లోకానికి మనం చాటి చెప్పుదాం.

- పి.ప్రకాశం, హైదరాబాద్.

## సంక్షిప్త వార్తలు

2006 ఏప్రియల్ 2వ నుండి మే నెల 6వ తేదీ వరకు జాన్ రిక్కీ గూటం గారు సతీసమేతముగా ఈశాన్య రాష్ట్రముల పర్యటన ముగించుకొని మే 7వ తేదీ రాత్రికి కాకినాడ క్షేమముగా చేరుకొనిరి. తదుపరి స్థానిక సంఘసనులలో చురుకుగా పాల్గొనుచు యున్నారు.

మే 18వ తేదీ నాడు గుంటూరు జిల్లా తెనాలి దగ్గర నున్న అనువర్లపూడిలో జరిగిన సువార్తకూటములో వాక్యపరిచర్య చేసిరి. అక్కడ సోదరులు యేసుపాదం గారు పలు సంవత్సరముల నుండి సువార్త చాటుచున్నారు. అంతకు ముందు తెనాలిలో యున్న సోదరులు విక్టర్ దానియేలు తురాకా గారిని సందర్శించి అయనతో కొంత సమయం గడిపిరి.

రిక్కీ గూటం దంపతులు జూన్ 1న బయలుదేరి వాస్కోడిగామ, గోవా వెళ్లియున్నారు. తిరుగు ప్రయాణంలో వారు హుబ్లీ, గదగ్ పట్టణాలను దర్శించి వాక్యపరిచర్య చేయుదురు. జూన్ 7 నుండి 12 వరకు కర్ణాటక లో యున్న సంఘాలను దర్శించి వాక్యపరిచర్య చేయుదురు. తిరిగి జూన్ 14 కల్లా కాకినాడ చేరుకొందురు.

సోదరులు జాషువా గూటం గారు క్రమముగా ఆరోగ్యం కోలుకొనుచున్నారు. మే నెల రెండో వారం నుండి ఆయన ఆఫీసు పనులకు హాజరవుచున్నారు. బహిరంగ సువార్తకూటములలో చురుకుగా పాల్గొనుటకు ఎదురు చూచుచున్నారు. ఆయన ఆరోగ్య నిమిత్తం ప్రార్థించిన వారందరికీ, వ్యక్తిగతంగాను, టెలిఫోను ద్వారాను ఉత్తరాల ద్వారాను పరామర్శించిన వారందరికీ సత్యవాక్కు ద్వారా ఆయన అభినందనలు తెలియజేయు చున్నారు.

జూన్ 1వ తేదీ గురువారం నుండి ప్రతి గురువారం సత్యవాణి T.V. కార్యక్రమమం విస్సా (**VISSA**) ఛానెల్ లో కూడ ఉదయం 7 గంటల నుండి 7:30 వరకు ప్రసారం చేయబడుచున్నది. దీనితో వారానికి 3 సార్లు సత్యవాణి T.V.కార్యక్రమాలు ప్రసారం చేయబడుచున్నవి. యివి నిరాటంకముగా జరిగేలాగున ప్రార్థించండి. బంధుమిత్రులకు వీటిని గూర్చి తెలియజేయండి.

తూర్పుగోదావరి జిల్లా గొల్లపాలెంలో క్రీస్తు సంఘముచే నిర్వహించబడిన బహిరంగ సువార్త కూటములు "మానవుని చింత - దేవుని పరిష్కారము" అను అంశము పై మే 2 నుండి 6 వరకూ దిగ్విజయముగా నిర్వహించబడినవి. ఆ కూటములలో సోదరులు బి. జాషువా (ఏలూరు), బి. జీవన్ (విజయవాడ) పి. నాగభూషణం (జంగారెడ్డి గూడెం), వి. సహదేవ్ (తాడేపల్లి గూడెం), పి. విజయ కుమార్ (కాకినాడ), పి. జాన్ మోజెస్ (గొల్లపాలెం), యం. చినరాజు (రామచంద్రపురం) గార్లు అద్భుతంగా వాక్యపరిచర్య చేసిరి. సహోదరులు జాషువా గూటం గారు సువార్త కూటములకు ముఖ్య ప్రసంగీకులుగా హాజరు కావలసియుండగా అనారోగ్యకారణాము వల్ల హాజరు కాలేకపోయిరి. దూరప్రాంతం నుండి వచ్చిన వారికి స్థానిక క్రీస్తుసంఘము భోజన వసతులు ఏర్పాటు చేసినది. ప్రత్యేక గీతాలాపన చేయుటకు విజయనగరం నుండి యస్. సాంసన్ గారు కాకినాడ నుండి సుధాకర్ గారు హాజరైరి. గొల్లపాలెంలో స్థానిక క్రీస్తుసంఘ సువార్తికులు పి. జాన్‌మోజెస్ గారు చేయుచున్న పరిచర్య వర్ధిల్లునట్లు ప్రార్థించ మనవి.

RNI Regd. No. 6997/98
Postal Regd. No. AP/KD-02/2006-2008

To

From:
**SATYA VAKKU**
P.O. Box 80, Kakinada - 533 001

Edited & Published by Joshua Gootam Printed by him at Satya Vani Publication, Sambhamurthy St. Kakinada - 533 00